పరీక్షార్థి తెలుగును భాష—Iగా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితే వారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను. →



IMG _00099.jpg

## భాగము IV : భాష I

### తెలుగు

సూచనలు : క్రింద యివ్వబడిన పద్యము చదివి సరియైన సమాధానములను ఎన్నుకోండి **(91 – 96)** :

తివిరి ఇసుమున తైలంబు దీయవచ్చు
దవిలి మృగ తృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు
చేరి మూర్ఖుని మనసు రంజింపరాదు

**91.** ఇసుమున తీయగలిగేది?

(1) నూనె

(2) నీరు

(3) బొగ్గు

(4) బంగారం

**92.** నీరు ఎక్కడ త్రాగవచ్చు?

(1) నిండు బావిలో

(2) ఎండ మావిలో

(3) ఉప్పు నీటి సముద్రంలో

(4) ఎండు బావిలో

**93.** దీని కొమ్మును కూడ సాధించవచ్చునట!

(1) కుందేలు

(2) గుర్రపు కొమ్ము

(3) తాబేలు

(4) కుంటి తేలు

**94.** మూర్ఖుని మనస్సును చేయలేనిది?

(1) నిద్రింప జేయటం

(2) బాధింప జేయటం

(3) సంతోషింప జేయటం

(4) రమింప జేయటం

**95.** రంజింప చేయటం అంటే -

(1) దుఃఖ పెట్టడం

(2) ప్రశంశించడం

(3) ఆనందం కలిగించడం

(4) బాధ కలిగించడం

**96.** మూర్ఖునిలో కనిపించే లక్షణం -

(1) అహేతుకత

(2) నిర్లిప్తత

(3) తార్కికత

(4) మర్యాద

సూచనలు : సరియైన సమాధానములు వ్రాయండి (97–111) :

**97.** చిన్న పేరాగ్రాఫ్‌లో కొన్ని పదాలను వదిలి విద్యార్థులను వాటిని సరియైన పదాలతో తమ అధ్యయనం సామర్థ్యం ద్వారా, విశ్లేషణ సామర్థ్యం ద్వారా పూరించమని చెప్పే అభ్యాసము ఎందుకోసం?

(1) క్రొత్త పదాలు ఉపయోగించటం

(2) సంక్షిప్తీకరించేందుకు

(3) పదాల ఉచ్చారణ కోసం

(4) అవగాహన కోసం

**98.** ఈ క్రింది వానిలో ఏది అధ్యయన అవగాహనకు సంబంధించిన ప్రశ్న?

(1) నోబెల్ బహుమతి పొందిన భారతీయ కవి ఎవరు? అని అడగటం

(2) కిరణ్ దేశాయ్ వ్రాసిన మరియొక పుస్తకం మీరు చదివారా?

(3) "పరిహరించు" అనే పదాన్ని మీ సొంత వాక్యంలో వ్రాయమని అడగటం

(4) "పురస్కారం" అనే పదానికి సంబంధించిన ఉచ్చారణను సరిచూడమని చెప్పటం

**99.** అర్థవంతంగా రాసేందుకు పిల్లలు రంగు బలపాలతో గీతలు గీయడం సున్నాలు గీయడం మొదలయిన మౌలిక రూపాల ద్వారా రూపొందించుకొనే సామర్థ్యాన్ని ................ సామర్థ్యం అంటారు.

(1) ఉద్వేగ సామర్థ్యం

(2) ఉనికి సంబంధిత సామర్థ్యం

(3) జ్ఞానగ్రహణ సామర్థ్యం

(4) యాంత్రిక (Motor)

**100.** స్నేహపూర్వక లేఖలు వ్రాయటంలో విద్యార్థులు తప్పకుండా పరిగణలోనికి తీసుకోవలసిన లక్షణాలు?

(1) ఇతరులకు స్పష్టంగా ఉండేటట్లు చూడటం, సంక్షిప్త పదాలు ఉపయోగించటం, స్పష్టమైన రూపంలో ఉంచటం

(2) వ్యక్తిగతంగా, ఎటువంటి రూపం లేకుండా రాయటం

(3) ఒక నిర్దుష్ట రూపం, వైయక్తిక స్పర్శ, సంక్షిప్త పదప్రయోగం

(4) వ్యక్తిగతం కాకుండా చూడటం, సరియైన రూపంలో రాయటం

**101.** ఒక భాషను నేర్చుకొనేటప్పుడు ఆ భాషకు ఉండే ప్రత్యేక ఉచ్చారణా లక్షణం వల్ల విద్యార్థులు తరచుగా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతుంటారు. ఈ సమస్యను అధిగమించే ఒక మార్గం

(1) తరగతిగదిలో మౌఖిక సంప్రదింపులు అనివార్యం చేసే క్రీడలు లాంటి అభ్యాసాలు యివ్వడం

(2) ఒక నిపుణుడి ద్వారా ప్రత్యేకమైన ఉచ్చారణా చికిత్స చేయించడం

(3) తప్పులు జరిగినప్పుడల్లా వాటిని సరిదిద్దటం

(4) విద్యార్థులు తరగతిగదిలో పెద్దగా చదవటం

**102.** ఇవాళ నేను తరగతి గదిలో ఒక కవిత చదువుతాను. చదివే క్రమంలో అక్కడక్కడ కొన్ని పదాలను, పదబంధాలను వదిలి వేస్తాను. విద్యార్థులు వాటిని ఊహించి చెప్పాలి. ఆ తరువాత నేను తిరిగి పూర్తి పాఠాన్ని చదివినప్పుడు విద్యార్థులు తమ సమాధానాలు సరియైనవో కావో సరిచూచుకోవాలి. ఈ తరహా కార్యకలాపాన్ని సమాచార ..... కార్యకలాపము అంటారు.

(1) సరిదిద్దే

(2) ఖాళీ

(3) పంపిణీ

(4) మారకపు

**103.** పిల్లలు సులభంగా భాషా జ్ఞానాన్ని యితరుల కంటే సులభంగా గ్రహించే వయస్సు

(1) 8 సం.ల వయస్సుకు ముందు

(2) 8 సం.ల వయస్సు తరువాత

(3) 10 సం.ల వయస్సు కంటే ముందు

(4) 13 సం.ల వయస్సు తరువాత

**104.** విద్యార్థులకు మరింత లోతైన మరింత ఎక్కువ సమాచారాన్ని ఎక్కువ ఖర్చు కాకుండా అందించే మాధ్యమం ఏది?

(1) యాంత్రిక మాధ్యమం (Electronic)

(2) ప్రత్యక్ష ప్రదర్శన/వివరణ

(3) ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్, ట్రాన్స్‌పరెన్సీస్/స్లైడ్‌లు

(4) కాగితాలు

**105.** బహుళ భాషా తరగతిలో విద్యార్థులు ఒకే భాషను నేర్చుకోవటం అనేది –

(1) విద్యార్థులు ఒకే తరహా భాషలు మాట్లాడటానికి అప్పుడప్పుడు ఒకేదగ్గర కూర్చొండ బెట్టటం ద్వారా ఎక్కువ నేర్చుకునే అవకాశం కల్పిస్తుంది

(2) లక్ష్య భాషను నేర్పే ఉద్దేశ్యంతో యితర భాషలపై దృష్టి పెట్టకుండా చేస్తుంది

(3) తరగతి గదిని, ఎటువంటి సమాచార పంపిణీ జరగకపోవటం వలన నిరుత్సాహంగా మార్చుతుంది

(4) ఉచ్చారణా సంబంధించిన విషయాలలో ఉండే విభిన్నతలను చర్చించటానికి వ్యాకరణ సంబంధిత నిర్మాణాలను చర్చించటానికి అవగాహన కల్పించి, తద్వారా అవగాహన కల్పించుకోవటానికి తద్వారా లక్ష్య భాషను ఉపయోగించటానికి దోహదపడుతుంది

**106.** ఒక విద్యార్థి ఒక ద్వితీయ/విదేశీ భాషపై పట్టును సంపాదించుకోనే స్థాయిని భాషా మార్పు (Language transfer) ప్రభావితం చేస్తుంది. ఈ స్థితిని ఉపాధ్యాయుడు ఈ క్రింది చర్య ద్వారా సరిచేయవచ్చు.

(1) ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మరిన్ని సమిష్టి తరగతులను నిర్వహించటం ద్వారా, చర్చలను ప్రోత్సహించటం ద్వారా

(2) వేరొక భాష నేర్చుకోవటంలో విద్యార్థులు ఎదుర్కొనే యిబ్బందులను విశ్లేషించుటకు అప్పుడప్పుడు పరీక్షలు నిర్వహించటం

(3) క్రమంగా కఠినమైన వాచకాలను తీవ్రంగా చదివే తరగతుల నిర్వహణ ద్వారా

(4) L2 లో గట్టి జ్ఞాన గ్రహణ పునాదిని బలోపేతం చేసే లక్ష్యంతో L1 లోని సాధారణ భాషా నైపుణ్యాలను బలపర్చే లక్ష్యంతో కార్యాచరణను రూపొందించడం ద్వారా

**107.** మిశ్రమ సామర్థ్యాలు కలిగిన విద్యార్థులున్న తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఈ క్రింది విషయాన్ని పరిగణలోనికి తీసుకోవాలి

(1) ఇంటిదగ్గర విద్యార్థులు తమకిచ్చిన అభ్యాసాలను పూర్తి చేసేందుకు సహకరించేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయ సమావేశాలు నిర్వహించటం

(2) విద్యార్థులు అందరు కలిసి చర్చించేందుకు, సామాజిక సామర్థ్యాలను పెంపొందించేందుకు పెద్ద బృందాల కార్యకలాపాలలో పాల్గొనేందుకు విద్యార్థులకు చిన్న చిన్న ప్రాజెక్టులు అప్పగించడం

(3) ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరై తమ సామర్థ్యాన్ని పెంచుకొని యితరులతో పాటుగా చదవగలగుతున్నారా లేదా అనే విషయాన్ని

(4) అప్పుడప్పుడు విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకొనేందుకు మానసిక వైద్యుడ్ని తరగతి ఉపాధ్యాయులను సంప్రదించటం

108. పాఠ్య పుస్తకాల ప్రశ్నలు కొన్ని సందర్భాలలో తక్కువ స్థాయిలోను లేక కేవలం వాస్తవాధారితంగా వుండే అవకాశం వుంటుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఈ క్రింది వాటిలో ఒక పని చేయవచ్చు

(1) పాఠ్యపుస్తకాన్ని అరుదుగా వాడటం

(2) ఎక్కువ సాహిత్య సంబంధించిన అధ్యాయాన్ని సూచించడం

(3) సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే, సమస్యలను పరిష్కరించే అభ్యాసాలను యివ్వడం

(4) జ్ఞాన అంశానికి సంబంధించిన పాఠ్యాంశాన్ని రూపొందించుట

109. విదేశ భాషలు నేర్చుకొనేవార్చు ఒక లిఖిత వాచకాన్ని, అక్షరక్రమం (Spelling) కారణంగా మౌఖిక వ్యాఖ్యానం చేయటంలో యిబ్బందిని ఈ క్రింది చర్య ద్వారా అధిగమించవచ్చు

(1) అక్షర క్రమాన్ని, ఉచ్ఛరణను పైకి పెద్దగా చదవడం ద్వారా

(2) చదువుతున్నప్పుడు సరియైన ఉచ్చారణను వింటూ దానిని తిరిగి పెద్దగా ఉచ్ఛరించటం ద్వారా

(3) ఉపాధ్యాయుని ఉచ్చారణని అనుకరించడం ద్వారా

(4) "సమస్యాత్మకమైన" పదాన్ని తమకు తాముగా అభ్యసించటం

110. ఒక తరగతి గదిలో, ప్రత్యేక సామర్థ్యం కలిగిన విద్యార్థులను ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని, విజయాన్ని ఈ క్రింది పద్ధతి ద్వారా అభివృద్ధి చేయవచ్చు

(1) విద్యార్థుల ప్రత్యేక అవసరాలు తీర్చేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులను మాత్రమే నియమించడం

(2) ఆ విద్యార్థులందరిని ఒక చోట చేర్చి వాళ్ళు తమ పాఠశాలలోని మిగతా వాళ్ళతో కలపకుండా చేయడం

(3) వివిధ రకాల అధ్యయన వాచకాలను అందించడం ద్వారా

(4) పరస్పరం నేర్చుకోనే (Co-operative learning) అవకాశాన్ని కలిసి చర్చించుకోనే సందర్భాలను కల్పించడం ద్వారా

111. సాంప్రదాయ భాషా తరగతిగది అనేది ఉపాధ్యాయ కేంద్రిత తరగతిగది, ఆధునిక తరగతిగది అనేది విద్యార్థి కేంద్రిత తరగతిగది. ఇందులో మొదటి దానికున్న ఒక లక్షణం

(1) విద్యార్థులు ప్రత్యేకంగా రూపొందించిన భాషా సంబంధిత అభ్యాసాలను నేర్చుకొనే క్రమానికి ఉపాధ్యాయుడు సహకరిస్తూ, నిర్వహిస్తూంటాడు

(2) ఉపాధ్యాయుడు మౌఖిక లిఖిత భాషల నమూనాలను అందిస్తూ వుంటాడు. విద్యార్థులు అతనిని/ఆమెని అనుసరిస్తారు

(3) నేర్చుకొనే అంశానికి బాధ్యుడు ఉపాధ్యాయుడు, విద్యార్థి అధ్యయనానికి సంబంధించిన ప్రతిపుష్టి (Feed back) అతనే యిస్తాడు

(4) విద్యార్థులు తరగతిగది వెలుపల విషయాలు నేర్చుకొని అప్పుడప్పుడు లిఖిత పరీక్షలు వ్రాస్తారు

సూచనలు : క్రింద యివ్వబడిన పేరాను చదివి సరియైన సమాధానములను ఎన్నుకొనండి **(112–120)** :

ఆంధ్ర వ్యాకరణ చరిత్రలో చిన్నయ్యసూరి కున్న స్థానం అపరిహరణీయం. తెలుగు సూత్రాలు అనగానే సూరి జ్ఞప్తికి రాకమానడు. ఆయన చూపు నిశితం. వాక్కు గంభీరము. తెలుగు భాషాసమిష్టికి దిఙ్మాత్రంగానైనా లక్షణం సమకూర్చాలని ఆయన ప్రయత్నం. "శ్రేయ: ప్రమేయ విజ్ఞాన" మన్న తలంపుతో ఆయన లభ్యమయినంతవరకు లక్ష్య గ్రంథాలను పరిశీలించి ఆంధ్రశబ్దశాసనం, శబ్దలక్షణసంగ్రహం, పద్యాంధ్రవ్యాకరణం, సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణం, బాలవ్యాకరణం రచించాడు. ఆయన జీవిత కాలంలోనే శబ్ద లక్షణసంగ్రహం (1853), బాలవ్యాకరణం (1858) ముద్రితాలయ్యాయి.

సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణాన్ని సూరి పూర్తిచేయలేదని 1865 డిశంబరు నెల సుజనరంజనీ పత్రికలో బహుజనపల్లి సీతారామాచార్యులవారు మున్నైనవారు వ్రాశారు. ఆంధ్రశబ్దశాసనం సంగతి వారు ప్రస్తావించలేదు. అయినా వారు వినికిడిని బట్టి అలా వ్రాశారేమోనని శంకించవలసివస్తున్నది. సమగ్రముని తాము పేర్కొన్న శబ్దలక్షణసంగ్రహాన్ని గూడ వారు చూచినట్లు కనబడదు. చూచివుంటే ప్రౌఢ వ్యాకరణంలోని సర్వనామాదులు ప్రక్రియ మరొక తీరుగా వుండేది.

ఏది ఎలా ఉన్నా శబ్దలక్షణసంగ్రహం 1902లో ద్వితీయ ముద్రణ పొందింది. 1931లో ఆంధ్రసాహిత్యపరిషత్తువారు తొలిసారిగా "సూత్రాంధ్ర వ్యాకరణములు" అన్న పేర చిన్నయసూరి సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణం, ఆంధ్రశబ్దశాసనం, పద్యాంధ్రవ్యాకరణం చేర్చి ఒక సంపుటి ప్రకటించారు.

విశ్వవిద్యాలయాలలో బాలవ్యాకరణానికి పఠనపాఠనాలు ఏర్పడి ప్రామాణ్యం ఏర్పడింది. ఇంతవరకూ పేర్కొనదగిన వ్యాఖ్యలు అయిదు వచ్చాయి. ఆంధ్ర కావ్యాల ముద్రిత పాఠాలు కొంత మారాయి. వీటిని బట్టి బాల వ్యాకరణ ప్రశస్తి ప్రభావా లెట్టివో ఊహించుకోవచ్చును.

నిజానికి బాలవ్యాకరణ హృదయం అర్థం చేసుకోవాలంటే సూరి వ్యాకృతి రచనల పౌర్వాపర్య పరిశీలనం ముఖ్యం. ఈ విషయం విమర్శకులుగాని, వ్యాఖ్యాతలుగాని అంతగా పట్టించుకొన్నట్లు కనబడదు. కాకపోతే ఒకరు సంస్కృత సూత్రాంధ్రవ్యాకరణం సూరిగారి మొదట రచననీ, చజలదంత్యతాలవ్యతానిర్దేశమూ "ముచ్చటలు" అన్న రూపం సాధించుకొనకపోవటం ఆంధ్రశబ్దశాసనపుటనంతర రచితత్వాన్ని చాటుతున్నదని అన్నారు. ఇంకొకరు సూరి మొదట సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణం, తరువాత ఆంధ్ర శబ్దశాసనం, ఆ తరువాత పద్యాంధ్రవ్యాకరణం, ఆ మీద శబ్దలక్షణ సంగ్రహం, కడపట బాలవ్యాకరణం వ్రాసినట్లు పేర్కొన్నారు. వేరొకరు అది సరికాదు. పద్యాంధ్రవ్యాకరణం 1840 నాటి రచన, సంస్కృత సూత్రాంధ్రవ్యాకరణం 1842 నాటిది, ఆంధ్రశబ్దశాసనం 1844 నాటి కృతి, శబ్దలక్షణసంగ్రహం నాల్గవ రచన.

**112.** తెలుగు సూత్రాలు అనగానే మొదటగా గుర్తుకు వచ్చే పేరు ..............

(1) ఆంధ్ర వ్యాకరణము

(2) ఆంధ్ర శబ్దశాసనం

(3) చిన్నయ్యసూరి

(4) సీతారామాచార్యులు

**113.** ఈ క్రింది వాటిలో ఒకటి చిన్నయ్య సూరి రచన కాదు

(1) శబ్ద లక్షణ సంగ్రహం

(2) ఆంధ్ర మహాభారతం

(3) బాల వ్యాకరణం

(4) ఆంధ్ర శబ్దశాసనం

**114.** చిన్నయ్య సూరి సంస్కృతాంధ్ర వ్యాకరణాన్ని పూర్తి చేయలేదని అన్నది:

(1) బహుజనపల్లి సీతారామాచార్యులు

(2) విశ్వనాథ సత్యనారాయణ

(3) బూదరాజు రాధకృష్ణ

(4) దనికొండ హనుమంతరావు



IMG _00104.jpg

**115.** శబ్దలక్షణ సంగ్రహం ద్వితీయ ముద్రణ పొందిన సంవత్సరము

(1) 1908

(2) 1902

(3) 1904

(4) 1906

**116.** బాలవ్యాకరణానికి వచ్చిన వ్యాఖ్యలలో పేర్కొనదగిన వాటి సంఖ్య

(1) ఏడు

(2) ఆరు

(3) తొమ్మిది

(4) ఐదు

**117.** చిన్నయ్య సూరి బాల వ్యాకరణం హృదయాన్ని అర్థం చేసుకోవటానికి అవసరమైనది

(1) హృదయ పరిశీలన

(2) వ్యాకృతి రచనల పౌర్వాపర్య పరిశీలన

(3) ఆత్మ పరిశీలన

(4) అనుశీలన

**118.** బాల వ్యాకరణం ముద్రణ పొందిన సంవత్సరము

(1) 1902

(2) 1931

(3) 1858

(4) 1853

**119.** బాలవ్యాకరణానికి పఠనపాఠనాలు ఏర్పడటం వలన జరిగిన మార్పు

(1) వ్యాఖ్యానాలు వెలువడటం

(2) ప్రామాణికత ఏర్పడటం

(3) సమీక్షలు రావటం

(4) ముద్రణలు జరపటం

**120.** అపరిహరణీయం

(1) పరిష్కరించదగినది

(2) పరిష్కరణ లేనిది

(3) పరిహరింపదగినది

(4) పరిహరింపలేనిది